# తలరాత

**- కె. యస్. వరప్రసాద్**

'ఫోను రింగవుతుంటే వినిపించడంలా... వెళ్ళి లిఫ్ట్ చెయ్యొచ్చుగా...'' పక్కనే కూర్చుని టీవీ చూస్తున్న కిరణ్ నుద్దేశించి పెంకులెగిరిపోయేల అరిచింది శాంతి.

పేరు చూసి మోసపోయి చేసుకున్నాన్రా భగవంతుడా అనుకుంటూ సీరియస్‌గా ఓ చూపు చూసి మెల్లగా లేచి ఫోనందుకున్నాడు. అవతలివైపు నుండి ఏమిచెప్పారోగాని ఫోను పెట్టేసి ఓ పెద్ద వెర్రికేక పెట్టి, కల్లుతాగిన కోతిలా.. ఆహా.. ఓహా.. అంటూ కుప్పిగంతులేయడం మొదలెట్టాడు కిరణ్.

శాంతి మొదట్లో శాంతంగానే అడిగింది విషయమేమిటని.


వెర్రిచూపులు.. పిచ్చిగంతులు.. మానక పోగా.. శాంతిని పట్టుకుని గిర గిరా తిప్పుతూ, తన గార్దవ స్వరంతో పాటలు పాడటం మొదలెట్టాడు.

శాంతికి ఓపిక నశించింది, ఇక లాభం లేదని పక్కనే ఉన్న చీపురుకట్ట పుచ్చుకోవడంతో దారిలోకొచ్చాడు.

''నాకు ఉత్తమ రచయిత అవార్డొచ్చిందోచ్..'' పెద్దగా అరిచాడు కిరణ్ కుప్పిగంతులు మాత్రం మానలేదు.

షాక్ నుండి తేరుకోవడానికి కొంచం టైం పట్టింది శాంతికి.





## డైనోసార్స్

'జురాసిక్‌పార్క్' సినిమా ఒక్కసారి చూసినా చాలు మనం మర్చిపోలేం. అవునా! డైనోసార్స్ అంటే ఓ థ్రిల్ అందరికీ. సడన్‌గా స్క్రీన్‌పై ఎప్పుడొస్తుందా అని లబ్‌డబ్ అని గుండె కొట్టుకుంటూ వుంటుంది మనకి. డైనోసార్స్ అసలు ఎప్పుడు వుండేవో తెలుసా? ఇరవై కోట్ల ఏళ్ళ క్రితం వుండేవి. 1842లో రిచర్డ్ ఓవెన్ వీటిని కనుగొన్నాడు. వీటి బరువు వంద టన్నులు. నూటముప్ఫయి అడుగుల పొడవు, నలభై అడుగుల ఎత్తు వుంటాయి. ఇవి సుమారు గంటకు డెబ్భయి కిలోమీటర్లు పరుగు పెట్టగలవు. వీటి నోటిలో తొమ్మిది వందల అరవై పళ్ళు వుంటాయి. హమ్మో! చదువుతుంటేనే భయమేస్తోంది కదూ!

## బుడుగు పిడుగు!

పిల్లలు కాదు పిడుగులు అంటే ఏమాత్రం అతిశయోక్తి కాదండీ! ఐదేళ్ళ అజయ్‌పురి థాయ్‌లాండ్‌లో ఓ రికార్డ్ సృష్టించాడు. తరచూ కంప్యూటర్‌తో ఆటలు ఆడే ఈ అబ్బాయి తెలివిగా చిన్న వెబ్‌సైట్ డిజైన్ చేశాడు. ఇంత చిన్న వయసులో ఇతనికున్న కంప్యూటర్ నాలెడ్జ్ చూసి అవాక్కయిపోయారు. అమెరికాలోని మైక్రో సాఫ్ట్‌వేర్ కంపెనీ ద్వారా 'మైక్రోసాఫ్ట్ ఆఫీస్ యూజర్ స్పెషలిస్ట్' అనే సర్టిఫికేట్‌ను కూడా పొందగలిగాడు. ఈ కంపెనీ మే పదిహేడున ప్రపంచ వ్యాప్తంగా పెట్టిన ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో అజయ్ బ్యాంకాక్ నుండి రాసి, తొంభై ఎనిమిది శాతం మార్కులు కొట్టేశాడు. ఏడు సబ్జెక్ట్స్‌లో నూటికి నూరు మార్కులు వచ్చాయి. బిల్‌క్లింటన్, థాయ్‌లాండ్ ప్రధాని చువాన్ లీక్‌పాయ్, వాజ్‌పేయ్, చంద్రబాబు నాయుడు అతని తెలివికి తెగ మెచ్చేసుకుంటున్నారు. పిల్లవాడా! ఈ బుడుగు పిడుగా!

- ప్రియ

ఒక్కసారి గెంతులాపి ''చూశావా.. విన్న నీకే అంత షాక్ తగిలితే అవార్డొచ్చిన నేనెంత షాక్ తినాలి చెప్పు... ఈ ఆనంద సమయంలో నీకేమి కావాలో కోరుకో వెంటనే తీరుస్తా?'' వరమిచ్చాడు కిరణ్.

''నాకేమి వద్దుగాని ఒక్కసారి ఫోను చేసి కనుక్కోండి, మరెవరికో చేయబోయి మీకు చేసుంటారాఫోను.''

'అదీ నిజమే సుమా..' ఆలోచనలో పడ్డాడు.

మరళా ఫోను రింగవడంతో ఎందుకైనా మంచిదని ఈసారి శాంతి ఫోనందుకుంది.

అవతలివైపు నుండి ప్రొడ్యూసర్ పానకాల రావ్ మాట్లాడుతున్నాననడంతో శాంతికి విషయం కన్ఫరం అయి.. రిసీవర్ భర్త చేతికిచ్చి.. ఆలోచనలో పడింది.

సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం, పెళ్ళయి మూడు నెలలైంది. కొత్తకాపురం.. ఇద్దరూ ఉదయం తొమ్మిది గంటలకు ఆఫీసు కెళ్ళడం, సాయంత్రం ఏడు గంటలకల్లా ఇల్లు చేరడం, టీవీ ముందు కూర్చుని వొచ్చే చెత్త సీరియల్స్ అన్నీ ఓపిగ్గా చూడడం, ఒకవేళ ఎవరైనా రావడం లేటైతే రెండోవ్యక్తి జరిగిన స్టోరీని కళ్ళకు కట్టినట్లు చెప్పడం... మొదట్లో శాంతి యాడ్స్ చూస్తూ ''మీరు వంట చేయొచ్చు కదా'' అని ముఖమదోలా పెట్టి ప్రాధేయపడినట్లు అడిగేది, దానితో ఉబ్బిపోయిన కిరణ్ ఎగేసుకెళ్లి యాడ్స్ అయిపోయేటప్పటికి వంట పూర్తిచేసి మళ్లీ సీరియల్ చూసేవాడు. ఏమాటకామాటే చెప్పాలి శాంతి కంటే కిరణ్ వంట చాలా బాగా చేస్తాడు. తరువాత మెల్ల మెల్లగా అది అతని నిత్య కృత్యమైంది. కాదు కూడదంటే ఇక ఇంటి పెంకులెగిరేలా విరుచుకుపడడం మొదలెట్టేది శాంతి. కట్నం తీసుకుని పెళ్ళి చేసుకున్నందుకు తప్పదని వంట విషయంలో రాజీపడిపోయాడు.

ఓరోజు ఆఫీసులో పనేమి లేకపోవడంతో ఎంతకీ తరగని టీవీ సీరియల్స్ గురించి ఆలోచనలో పడ్డాడు కిరణ్. ఒక్కోటి రెండు మూడు సంవత్సరాలుగా వస్తూనే ఉంది. ఏరోజుకారోజు అయిపోయినట్లే ఉంటుంది కానీ అయిపోదు.. ఎంత నమిలినా తరగని చూయింగ్ గమ్‌లా చూసే కొద్దీ వస్తూనే ఉంటుంది. అర్ధ గంట టైంలో ఇరవై ఐదు నిముషాలు వ్యాపా... మిగిలిన ఐదు నిముషాలు స్టోరీ... మైనా ఉందా అంటే అదీ లేదు. ... పేరు మార్చి కొత్త క్యారెక్టర్లతో ... 'ఈమాత్రం కథలు మనం రా...' తనను తాను ప్రశ్నించుకున్నాడు.

ఒక్కసారిగా ముఖంలో చెప్పలేనం... చ్చింది. ఎలాఅయినా సరే ఓ కథ రా... డిసైడ్ అయిపోయాడు.

తన రొట్టె విరిగి నేతిలో పడినట్లు రెండు... జుల తరువాత పేపర్లో తాము తీయబోయే డైలీ సీరియల్‌కు కొత్తరకం కథలు కావాలంటూ ఓ ప్రముఖ టెలీ ఫిల్మ్ వాళ్ళు ఇచ్చిన ప్రకటన చూడగానే ఎగిరి గంతేసినంత పనిచేసి, ఆలోచనలో పడ్డాడు.

''రాయాలంటే బుర్రలో బోలెడు అయిడియాలున్నాయ్.. కాని వాటిని ఎలా రాయాలి?'' తనని తాను ప్రశ్నించుకుని ఒక్క ఉదుటున లేచి బయలుదేరాడు.

ఆవారంలో వచ్చిన వార పత్రికలన్నీ కొని ఇల్లు చేరాడు.

ఎప్పుడైనా మాగజైన్ ఏదైనా కొందామండి అంటే, హాయిగా టీవీలో వొచ్చే ప్రోగ్రాంలు చూడక ఎందుకా పిచ్చి పత్రికలు అనే కిరణ్ ఒక్కసారిగా బండెడు పుస్తకాలు తీసుకురావడంతో విషయమేమిటని అడిగింది శాంతి. తను చేయబోతున్న ఘనకార్యం ఒక్కముక్కలో చెప్పాడు.

మొదట ఆశ్చర్యం వేసినా.. మంచిపని చేయబోతున్నందుకు సహకారాన్నందిస్తానని హామీ ఇచ్చింది. ''సరే నేనడిగేదానికి ఒప్పుకుంటావా?'' భయం భయంగా అడిగాడు కిరణ్.

''చెప్పు...'' ఏమడగబోతున్నాడా అని ఆలోచిస్తూ అడిగింది శాంతి.

దొరికిందే సందనుకుని ''నన్ను వంట చేయమనకపోతే నాకదే పదివేలు'' చెప్పి అవతలివైపు నుండి ఏవిధమైన రెస్పాన్స్ వస్తుందాని ఆలోచిస్తూ శాంతివైపు చూశాడు.

''ఓసింతేనా.. మీరు కథ రాయడం అయిపోయే వరకు వంట నేనే చేస్తా. సరేనా..'' చెప్పింది.

హమ్మయ్య కొన్నిరోజులు ఈ వంట చేసే బాధ తప్పిందని మనసులో సంతోషపడ్డాడు.

పుస్తకాలన్నీ చదివాక ఓ అవగాహనకొచ్చాడు. పెన్ను పేపరు తీసుకుని మొదలెట్టాడు.

ఒక్కరోజులో ఆరు పేజీల కథ పూర్తి చేసి పోస్ట్ బాక్స్‌లో పడేసి చేతులు దులుపుకున్నాడు.

పదిహేను రోజుల తరువాత ప్రొడ్యూసర్ దగ్గర నుండి ఫోను రావడంతో ఇక నేల మీద నడవడం కష్టమైంది.



స్టోరీ డిస్కషన్స్‌లో కూర్చున్నాడు కిరణ్. పక్కనే ప్రొడ్యూసర్ పరమేశ్వరం, రైటర్ రామ్మూర్తి, డైరెక్టర్ దివాకర్ ఇంకా యూనిట్‌వాళ్ళకు కొంచెం దూరంగా శాంతి ఉన్నారక్కడ.

శాంతికి సినిమాలన్నా టీవీ అన్నా మహాపిచ్చి. స్టోరీ డిస్కషన్స్ అవగానే కిరణ్‌కన్నా ముందు రడీ అయి కూర్చుంది నేనూ వస్తానని. తెలిసి తెలిసి రోకళ్లో తల దూర్చడం ఇష్టంలేక సరే రా అని వెంట తీసుకెళ్లాడు.

దివాకర్ నోరు తెరిచాడు. 'తలరాత' టైటిల్ అదిరింది. ఈ టైపు టైటిల్సే ఇప్పుడు కావాల్సింది. వినగానే ఇదేదో కష్టాల కథ అయి ఉంటుందని ఆడాళ్ళు టీవీ ముందు నుండి లేవరు. దీనితో ఇక చచ్చినట్టు ఇంట్లో అందరూ చూడాల్సిందే.

ఇంకా ఏదో చెప్పబోతున్న దివాకర్ మాటలకడ్డుతగిలి "అందుకే చాలా ఆలోచించి ఈ టైటిల్ పెట్టా" కొంచెం గర్వపడుతూ చెప్పాడు.

"ఇంతకీ తమరు రాసిన స్టోరీ ఏంటో" వెటకారంగా ప్రశ్నించాడు రామ్మూర్తి.

కంగుతిన్నాడు కిరణ్. స్టోరీ తెలియకుండానే కూర్చున్నారా వీళ్ళంతా? తనను తాను ప్రశ్నించుకున్నాడు.

"కిరణ్‌గారూ మీరేమాలోచిస్తున్నారో నాకర్థమైంది. విషయమేమిటంటే ఇక్కడున్నోళ్లెవ్వరూ మీ కథ చదవలేదండి." చావు కబురు చల్లగా చెప్పాడు దివాకర్.

"ఏంటి ఎవరూ చదవకుండానే నా కథ సీరియల్ తీయడానికెలా సెలెక్టయింది?" వెర్రి చూపులు చూస్తూ అడిగాడు.

"దీంట్లో నువ్వు ఫీలవ్వాల్సిన పనేమీ లేదు. మేమిచ్చిన ప్రకటన చూసి ఇప్పుడే బలపం పట్టిన పిల్లోడి దగ్గర నుండి అందరూ తెగరాసేసి మామూఖాన కొట్టారు. చదివితే చదవండి లేకపోతే చావండని.

ఇలాఅయితే లాభంలేదని మేమందరం కూర్చుని ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చి లాటరీ తీశాం. అదృష్టం బాగున్నోడికి ఛాన్సు తగులుద్దని. నీ అదృష్టం బాగుండి, నీ కథ బైటికొచ్చింది." విషయాన్ని వివరంగా చెప్పాడు పరమేశ్వరం.

విని గుడ్లు తేలేశాడు. "నువ్వు తరువాత ఆశ్చర్యపోదువు ముందు నీ కథ చెప్పు" అడిగాడు దివాకర్.

తలరాత బాగుంటే ఏమైనా చేయగలం లేదంటే ఏమి చేసినా వేస్ట్ అనేది ఈ కథలో నీతి.

"ఏంటి అంతుందేంటి దీంట్లో.." చేతిలోని కథకు సంబంధించిన పేపర్లు చూస్తూ, వ్యంగ్యంగా అడిగాడు రామ్మూర్తి.

అవునన్నట్లు సీరియస్‌గా ఓ చూపు చూసి మళ్ళీ మొదలెట్టాడు.

ప్రసాద్ తన ఆస్తులన్నీ అమ్మి ఓ చిన్న బిజినెస్ పెడతాడు. మొదట్లో తలరాత బాగుండి బాగా సంపాయిస్తాడు. తరువాత వర్మ అనే వేరే వ్యక్తి కూడా అదే బిజినెస్ పెట్టి తనకున్న టాలెంట్తో ప్రసాద్ కస్టమర్లందరిని తనవైపు లాక్కుంటాడు. దానితో ప్రసాద్ ఫాక్టరీ నడిపేందుకు అప్పులు చేయాల్సొస్తుంది. ఆ అప్పులు తీర్చలేక ఉన్న ఆస్తులన్నీ అమ్మి రోడ్డున పడతాడు.

ఇదీ క్లుప్తంగా స్టోరీ. అనగానే-

"ఈ కథలో కొత్తదనమున్నట్లనిపించడం లేదే?" ముఖం అదోలా పెట్టి అన్నాడు పానకాలరావ్.

"అవును ఈమధ్య వస్తున్న సీరియల్స్ అన్నీ ఈటైపే" చెప్పాడు రామ్మూర్తి.

"మరి కాదా..? వాటిని చూసి రాసినప్పుడు వాటిలా కాక వేరేలా ఎలా ఉంటుంది" అని చటుక్కున నాలిక్కొరుక్కున్నాడు కిరణ్.

"ఆ.. కథేదైతేనేం.. మనం ఏమి తీసినా చూసేందుకు జనం ఉన్నారు. డబ్బులిచ్చేందుకు యాడేజన్సీవాళ్ళున్నారు. మన బానర్ పవర్ మీకు తెలిసినట్టులేదు" గర్వంగా చెప్పాడు దివాకర్.

"ఆ అదీ నిజమే, మనం వాడుకునేది ఇతని టైటిల్ మాత్రమేకాని కథని కాదుగా... అయినా మనం అనుకున్న కథను ఎప్పుడు తీశాం కాబట్టి." చెప్పాడు పానకాలరావ్.

"ఇంతకీ వాళ్ళు చేసే బిజినెస్సేంటో.." ముఖమదోలా పెట్టి అడిగాడు దివాకర్.

"అదే సస్పెన్స్... బిజినెస్సేదైనా కావచ్చు." కడుపుమంటతో చెప్పాడు కిరణ్.

"అంటే మనమిప్పుడు ఈ స్టోరీని దగ్గర దగ్గర మూడొందల ఎపిసోడ్ల సీరియల్ తీయాలి" పరమేశ్వరం అనగానే మళ్ళీ షాక్ తిన్నాడు కిరణ్.


"మూడొందల ఎపిసోడ్లా?" పెద్దగా అరిచాడు.

"నువ్వేందయ్యా బాబూ ప్రతి విషయానికి షాక్ తింటావు. ఫీల్డ్‌కి కొత్తా ఏంటి?" ప్రశ్నించాడు రామ్మూర్తి.

"ఇదే నా మొదటి కథ" మెల్లగా చెప్పాడు.

"అదీ సంగతి.." అంతా అర్థమైనట్లు ఫేసు పెట్టి మళ్ళీ మొదలెట్టాడు రామూర్తి.

## సల్మాన్ రేటు




సల్మాన్‌ఖాన్ తన రేటును పదికోట్లకు పెంచేసాడుట. అది కాకుండా శాటిలైట్ రైట్స్ వేరేనట. ఒకేసారి రెండు సినిమాల్లో బుక్ చేసుకుంటే కొంచెం రేటు తగ్గిస్తాడుట. ఈమధ్య ఇంగ్లండ్ వెళ్లినప్పుడు తనకున్న డిమాండ్ దృష్ట్యా ఇలా రేటు పెంచానని చెప్పాడు. అక్కడ స్టేజీ షోలకి కూడా ఇలానే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకున్నాడుట. ఏమైనా తెలివైనవాడే!

## మీసాల గోల

ఛార్లెస్ శోభరాజ్ గెటప్ కోసం మీసాలు తీసేసిన జాకీష్రాఫ్ ఇప్పుడు మరింత అందంగా వున్నాడట. అంతేకాదు, ఇప్పుడు తాను హాయిగా ఊపిరి పీల్చుకోగలుగుతున్నానంటున్నాడు ష్రాఫ్ సంతోషంగా. అంటే ఇక ముందు కూడా మీసాలు తీసేసే కనబడతాడేమో చూద్దాం!

-ప్రియ





## మెజారిటీ

''నేను ఈ ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో గెలుపొందడం ఖాయం'' గొప్పగా చెప్పాడు కోదండం.

''ఏంటి అంత నమ్మకం?'' ఆసక్తిగా అడిగాడు చిదంబరం.

''ఏముంది. నేను ఓ ఆరునెలలపాటు నటనలో తర్ఫీదు తీసుకున్నాను. ఆ అనుభవంతో ఓటర్లను ఆకట్టుకుని నావైపుకు తిప్పుకున్నానులే'' చెప్పాడు కోదండం.

## పేర్లు

క్లాసులో మాస్టారు ఓ విద్యార్థిని అడిగాడు-

''నీకు తెలిసిన రెండు ఊరు పేర్లు చెప్పు.''

''మా ఊరు, మీ వూరు'' చెప్పాడు ఆ విద్యార్థి.

## ఓటు

''నీ ఓటు ఎవరికి వేస్తావు?'' అడిగాడు రామయ్య.

''అందరికీ!''

''అదేమిటి?''

''అవును. నా ఓటుకు అందరూ డబ్బిచ్చారు మరి!'' చెప్పాడు సోమయ్య.

## హామీ


ఓ ప్రాంతీయ పార్టీ జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు పోటీ అభ్యర్థులను ఎంపిక చేసింది. ఆ అభ్యర్థులతో పార్టీ అధ్యక్షుడు ఇలా అన్నాడు-

''మీరందరూ నాకు ఓ హామీ పత్రం రాసివ్వాలి!''

''ఏమిటది?''

''నావల్లగానీ, నా అనుచరులవల్లగానీ పార్టీలో చీలికలు తీసుకురానని'' చెప్పాడు ఆ పార్టీ అధ్యక్షుడు.

**- బి.వి.ఎస్.బాబు** (తెనాలి)




''నీకసలు విషయం తెలియదు. మేము మూడు సంవత్సరాలకు పైగా టెలికాస్ట్ చేసిన వింత రాగాలు కథ మొదట్లో రెండు పేజీలే. దాన్ని మొదట ఓ పదమూడు ఎపిసోడ్ల సీరియల్‌గా తీశాం. జనం విరగబడి చూస్తుండడంతో వాళ్ళనెందుకు నిరుత్సాహ పరచాలా అని దాన్ని లాగీ లాగీ ఇక లాగలేక వదిలేశాం.

దీన్ని మూడొందల భాగాలు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రసాద్ ఫ్యామిలి గురించి, వర్మ ఫ్యామిలి గురించి ఓ 50 ఎపిసోడ్లు. తరువాత కాలేజిలో వీళ్ళిద్దరికి జరిగిన గొడవ.. దీన్ని చెప్పడానికి ఓ 50 ఎపిసోడ్లు, వీళ్ళ పెళ్ళిళ్ళు పిల్లలు ఇవొక 50, తరువాత బిజినెస్ అని ఓ 50 ఎపిసోడ్లు సాగతీస్తే మొత్తం ఓ రెండొందల వుతాయి.

ప్రసాద్ కొడుకుతో వర్మ కూతురి పరిచయం ప్రేమ పెళ్ళి వీళ్ళ పిల్లలు ఓ వంద ఈజీగా మూడొందలవుతున్నాయ్. ఇకపోతే కారెక్టర్లం టారా.. సింపుల్‌గా ఓ అరవై డెబ్బై మందైతే సరిపోతుంది.

ఇకపోతే స్క్రీన్‌ప్లే. అది మనమింతవరకు ఏ సీరియల్‌కూ రాయలేదు కనుక కొత్తగా దాన్ని గురించి ఆలోచించనవసరం లేదు.'' అనగానే అంతా చప్పట్లు కొట్టారు.

''ఏమంటావ్'' ప్రొడ్యూసర్ భుజం మీద చెయ్యి వేసి అడగడంతో ఈలోకానికొచ్చాడు.

''నేననేదేముంది. మరీ అంత పెద్ద సీరియల్ తీయడం కష్టమవుతుందేమో...'' ఎక్కడో ఆలోచిస్తూ తన సందేహాన్ని వెలిబుచ్చాడు.

''ఆ అదీ నిజమే. చివరకొచ్చేటప్పటికి మాకూ బోరుకొడుతుంది. ఇక షూట్ చేయలేమనుకున్నప్పుడు మొదట్లో వొచ్చిన ఎపిసోడ్‌ల నుండి కొన్ని బిట్లు తీసి మాక్కావాల్సిన విధంగా డబ్బింగ్ చెప్పిస్తాం. అదే టెలికాస్ట్ చేస్తాం. ఆ సీనెప్పుడో చూసినట్టుంటుందేగాని ఆడియన్స్ గుర్తుపట్టలేరు. ఆవిధంగా మేం మానేజ్ చేస్తాం అన్నమాట'' చెప్పాడు దివాకర్.

కిరణ్‌కి విషయమంతా అర్థమైంది. ఇంకా ఇక్కడే ఉంటే ఇలాంటి బాంబులు చాలానే పేలేలా ఉన్నాయ్. ఇక్కడ నుండి నిష్క్రమించడం మంచిదనే నిర్ణయానికొచ్చి ''ఇంతకీ నేనేమిచేయాలి..'' అమాయకంగా అడిగాడు కిరణ్.

''ఏదైనా అవసరమైతే మేమే పి... తానికి అకౌంటెంట్‌ని కలిసి నీకు ... తీసుకుని..'' ఇంకా ఏదో చెప్తు... మాటలకడ్డు తగులుతూ ''సరే ... నవి తీసుకుని నే వెళ్ళిపోతా'' అం... వైపు చూశాడు.

ఇంట్లో ప్రతి చిన్న విషయానికి పి... రంకెలు పెట్టే శాంతి ఇక్కడింత జ... ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం ... జీర్ణించుకోలేని విషయంగా త... బయటకు నడుస్తూ అదే విషయా... శాంతిని.

''ఎక్కడెలా ఉండాలో నాకు తెలు... ఇప్పుడిక్కడ నేను నోరు తెరిస్తే ఇంత... ముందు మీ పరువు గంగలో కలిసిపో... అందుకే ఎప్పుడూ భర్త పక్కన ఇలాంటి ... చ్చిన ఇల్లాలు కామ్‌గా కూర్చుంటుంది... ఏమీ మాట్లాడదు. మీరెప్పుడూ టీవీలో చూ... దనుకుంటా మీటింగ్‌కి భర్తతో వచ్చినప్పు... రైనా ఏమైనా మాట్లాడడం చూశారా..?'' ... రగా వేసిన ప్రశ్నలో నిజముందనిపించింది ... ణ్‌కు. అయినా అనవసరంగా ఇప్పుడు ... కదిలించాన్రా బాబూ అనుకుంటూ స్కూ... స్టార్ట్ చేశాడు.

మూడొందలని మొదలుపెట్టిన సీరియ... ఐదొందలు దాటింది.

వొచ్చినన్ని రోజులు జనం ఎప్పుడైపోతుంది... బాబూ అనుకుంటూనే యాడ్స్ మధ్యలో అప్పు... డప్పుడూ వొస్తున్న కథను మా తలరాత అ... కుంటూ చూశారు.

• • •

మరుసటి రోజు పేపర్లో తాటికాయంత అక్షరాలతో అవార్డు విషయం రావడంతో ఉన్నట్లుండి... ళంగా కిరణ్ డిమాండ్ పెరిగింది. నిర్మాతలు... డైరెక్టర్లు.. ఒకరి తరువాత ఒకరు మాకు క... రాయమంటే మాకు కథ రాయమని ఫోను... మీద ఫోనులు చేయడం మొదలెట్టారు.

కథలు రాయకూడదన్న తన నిర్ణయాని... తిలోదకాలిచ్చి, మళ్ళీ కలం పట్టి భగవంతుడ్ని ప్రార్థించాడు..

స్వామీ నేను మళ్ళీ కలం పట్టానంటే ఇందులో నాతప్పేమీ లేదు. నా తలరాత బాగుండి నేను సంపాయించుకునే మహత్తరమైన అవకాశం వొచ్చింది. ఈ అవకాశాన్నొదులుకోలేక ఇలా జనం మీద నాకలంతో దండయాత్ర మొదలెట్టా ఇక జనాల తలరాతను నువ్వే నిర్ణయించాలి...

★